ఘనంగా విజయదశమి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ప్రజలు గురువారం విజయదశమిని ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కూడళ్లలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రధాన ఆలయాల వద్ద భారీ సంఖ్యలో వాహనపూజలు చేశారు. పోలీసు స్టేషన్లలో ఆయుధపూజ, పలు గ్రామాలలో రావణ ప్రతిమ దహనం కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాల్లోని ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. హుజూరాబాద్‌హైస్కూల్ గ్రౌండ్‌లో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతోహాజరయ్యారు. కమిషనర్ సమ్మయ్య రాంలీలా కార్యక్రమం ప్రారంభించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గందె రాధిక, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చొప్పదండి పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రామ్‌లీలా ఘనంగా నిర్వహించారు. చిన్నారుల నృత్యం, కరాటే ప్రదర్శన, తదితర కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ముఖ్య అతిథిగా హనుమాన్, మిరాయి సినిమాల మ్యూజిక్ డైరెక్టర్ గౌరహరి హాజరయ్యారు. జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయరాజు మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, రాంలీల వంటి కార్యక్రమాలు హిందువుల్లో చైతన్యం పెంపొందించడానికి తోడ్పడతాయని, ప్రతీ హిందువు హిందూ ధర్మ రక్షణకుపాటుపడాలన్నారు. తిమ్మాపూర్ ఎల్‌ఎండీ కాలనీలోని నిర్వహించిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యేకవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. రామడుగు మండలం వెదిరలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదగౌడ్, అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో పది రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన శోభాయాత్రలో మహిళల కోలాటం ఆకట్టుకుంది.


తిమ్మాపూర్: దసరా వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


హుజూరాబాద్: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పూజలు


శంకరపట్నం: కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఊరేగింపు


చిగురుమామిడి: ఇందుర్తిలో శమీ వృక్షానికి పూజలు


కేశవపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ


జమ్మికుంటలో..


మానకొండూర్: ఖాదర్‌గూడెంలో..


చొప్పదండి: చిన్నారుల నృత్య ప్రదర్శన




మానకొండూర్‌లో వేంకటేశ్వరస్వామి విగ్రహ ఊరేగింపు, గట్టుదుద్దెనపల్లి ఆంజనేయస్వామి గుడి ఎదుట వాహనపూజలు, స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



జమ్మికుంట: దుర్గామాత ఊరేగింపులో మహిళల కోలాటం, గంగాధర: దుర్గామాత నిమజ్జన యాత్ర


మానకొండూర్:చెంజర్లలో రావణ ప్రతిమ దహనం


తిమ్మాపూర్‌లో చిన్నారుల దసరా వేడుకలు



శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో లారీ ఢీకొనడంతో హైమాస్ట్ లైట్ స్తంబం నేలపై పడిపోయింది. రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు మరమ్మతులు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. జీపీ సమీపంలో అంబాల్‌పూర్, చింతగుట్ట వెళ్లేదారిలోని మూలమలుపు వద్ద హైమస్ట్‌లైట్ ఏర్పాటు చేశారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో మరమ్మతు చేయలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
హైమ, పంచాయితీ కార్యదర్శి, సెల్: 83320 23415

వాట్సాప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227


వెలిచాల శ్రీదుర్గాసోమేశ్వరస్వామి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

చండీ హోమం

రామడుగు: మండలంలోని వెలిచాల శ్రీదుర్గాసోమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం చండీ హోమం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పంచామృతాభిషేకం

జమ్మికుంట: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రం పురస్కరించుకొని అలయ అర్చకులు కృష్ణమాచార్యులు, వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో గురువారం పంచామృతాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేంద్రగుప్తా, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


జమ్మికుంట: అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

క్లుప్తంగా

కల్వలలో వైద్యశిబిరం


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

శంకరపట్నం: మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు శిబిరంలో పాల్గొని వివిధ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, వైద్యురాలు మహేశ్వరి, సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

సన్మానం


సన్మానిస్తున్న సత్యప్రసన్నరెడ్డి

రామడుగు: మండలంలోని కోరటపల్లికి చెందిన బందారపు తిరుపతిగౌడ్ కూతురు ఆమని ఎంపీవో ఉద్యోగం సాధించడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు లక్ష్మీరాజం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి, నెల్లి రవి పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల శ్రీధర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత సత్తా చాటాలి


సురేశ్‌ను సన్మానిస్తున్న యువకులు

గన్నేరువరం: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత సత్తా చాటాలని యువసేన కార్యాలయం ఇంచార్జి గూడూరి సురేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం యువసేవ కార్యాలయం ప్రారంభించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కార్యాలయం ప్రారంభించామన్నారు. పదమూడేళ్లుగా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్నానని, యువతలో చైతన్యం, ప్రజల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. వివేకానంద స్ఫూర్తితో ముందుకు వెళ్తామని, ప్రజలు ఆలోచించి యువతకు, కొత్తవారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీజీ మార్గంలో నడవాలి

- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


తిమ్మాపూర్: గాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, నాయకులు


జమ్మికుంట: గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య, వాసవీ క్లబ్ నాయకులు

తిమ్మాపూర్: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో గురువారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడారు. స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం, మద్యపాననిషేధం, అహింస మార్గాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల అధ్యక్షులు బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, మొరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వెంకటి, లింగారెడ్డి, పోలు రాము, రమేష్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు పార్టీల నాయకులు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్ర ఘనమైనదని, అహింసా మార్గంలోనే స్వాతంత్ర్య సాధించిన మహానేత అని కొనియాడారు.

చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్‌లో గాంధీ జయంతి నిర్వహించారు. జీపీ ఎదుట గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి, శ్యామకూర శారదసంపత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

హుజూరాబాద్: పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో కన్యాకాపరమేశ్వరి ఆలయ ఆవరణ సమీపంలోని గాంధీ విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే దివంగత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా దేశానికి మహానీయులు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని కందుగులలో గాంధీ విగ్రహానికి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలతో నివాళులర్పించారు.

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఆర్యవైశ్య, వాసవీ క్లబ్ నాయకులు రావికంటి సరేందర్, సర్పన్న, శ్రీనివాస్, సమ్మయ్య, రాజభాస్కర్ పాల్గొన్నారు.


హుజూరాబాద్‌లో లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి..


చిగురుమామిడి: సీతారాంపూర్‌లో మాజీ ప్రజాప్రతినిధుల నివాళి

చెరువులెన్ని.. కుంటలెన్ని?

- గణాంకశాఖ నేతృత్వంలో త్వరలో సర్వే

కరీంనగర్ అర్బన్: చెరువులెన్ని, కుంటలెన్ని, సాగులో ఉన్న భూమి ఎంత, సాగులో లేని భూమెంత వంటి అంశాలపై సర్వే చేపట్టేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. సదరు సర్వే ఆధారంగా నిధుల కేటాయింపు, ప్రణాళికల రూపకల్పన జరగనుండగా పక్కాగా జరిగేలా చర్యలు చేపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా చిన్ననీటి వనరులను లెక్కించనుండగా జలాశయాలనూ గణించనున్నారు. జిల్లా ప్రణాళిక అధికారి నేతృత్వంలో రెవెన్యూ, నీటి పారుదల, డీఆర్డీఏ శాఖలు భాగస్వాములు కానున్నాయి. చెరువులు, కుంటలు, బోర్లు, బావులు, ఎత్తిపోతల పథకాలు వంటి నీటి వనరులను లెక్కించి వాటి కింద సాగవుతున్న ఆయకట్టు వివరాలు సేకరిస్తారు. 2023–24 లెక్కల ఆధారంగా ఈ చిన్ననీటి వనరులు, జలాశయాలను లెక్కిస్తారు. ఈ సారి రెండు రకాలుగా లెక్కించేందుకు ప్రత్యేకంగా మొబైల్ యాప్ రూపొందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను మొబైల్ యాప్‌లో జీపీఎస్ (గ్లోబల్ పొజిషన్ సిస్టం) అనుసంధానంతో నమోదు చేయనున్నారు. ఒక పంట, రెండు పంటలు సాగవుతున్న భూములు, పంటల వివరాలు సేకరిస్తారు. నీటిపారుదలతో అభివృద్ధి చెందిన ఆయకట్టు (కమాండ్ ఏరియా), సాగునీరు అందని మెట్ట భూమి, ఒక తడి నీరు అందే భూమి (నాన్ కమాండ్ ఏరియా) వారీగా వివరాల లెక్కలు తేల్చనున్నారు. మండల స్థాయిలో జీపీవోలు అందుబాటులోకి రావటంతో వారిని ఈ గణనలో భాగస్వాములను చేయనున్నారు. ఇందుకు మార్గదర్శకాలు రావాల్సి ఉంది. ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయంలోని మండల సహాయ గణాంక అధికారు(ఎంఏఎస్‌వో)లకు శిక్షణ పూర్తి చేశారు. చిన్ననీటి వనరులను లెక్కించేందుకు కసరత్తు చేస్తున్నామని, రెండు విధాలుగా గణన ఉండనుందని గణాంకశాఖ అధికారులు వివరించారు.

పేదలకు అండగా కాంగ్రెస్

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- వెలిచాలలో ఇందిరమ్మ గృహప్రవేశం

రామడుగు: పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని వెలిచాలలో గురువారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఏగుర్ల బీరయ్య గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పిండి సత్యంరెడ్డి, నాయకులు కాడె శంకర్, ఎల్లమ్మల కృష్ణ, జక్కుల బాబు, కనకయ్య, శంకర్, హన్మంతు, లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు.


వెలిచాలలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తదితరులు

ఆర్థిక చేయూత

రామడుగు: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న మోతె గ్రామానికి చెందిన బత్తిని తిరుపతిగౌడ్ కుటుంబానికి చిన్ననాటి మిత్రులు (1993–94 పదో తరగతి) ఆర్థికసాయం చేశారు. మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న స్నేహితులు సుమారు రూ.ఇరవై వేలు, యాభై కిలోల బియ్యం గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుమారుడి చదువుకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు సిరిపురం రాజేశం, బొద్దుల ప్రవీణ్, బత్తిని శ్రీనివాస్, బోగ మనోహర్, నెరెళ్ల రవీందర్, మాజీ సర్పంచ్ అంబటి నారాయణ, మాజీ ఎంపీటీసీ బత్తిని మునయ్య పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న మిత్రులు

బాలికల పేరుమీద రూ.5,016 చొప్పన డిపాజిట్


అకౌంట్ బుక్కులు అందజేస్తున్న తూడి లచ్చన్న

గంగాధర: మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పుట్టిన ఆడపిల్లకు అండగా ఉండటానికి గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు తూడి లచ్చన్న ముందుకు వచ్చారు. అందులో భాగంగా రెండేళ్ల క్రితం ఆడపిల్ల బంగారు తల్లి పథకం ప్రారంభించాడు. ఇప్పటి వరకు పుట్టిన 14 మంది బాలికల పేరుమీద రూ.5,016 చొప్పున డిపాజిట్ చేస్తూ పోస్టాఫీసులో సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ఓపెన్ చేశారు. ఈసందర్భంగా శుక్రవారం సంబంధిత అకౌంట్ బుక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

నూతన కార్యవర్గం

హుజూరాబాద్: పట్టణంలోని జమాతే హైలథిస్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ. చాంద్‌పాషా, కార్యదర్శిగా అక్బర్‌పాషా, ఉపాధ్యక్షుడిగా ఎండీ. జాఫర్, హైమద్, సహాయ కార్యదర్శులుగా యూసఫ్, ఇస్మాయిల్, కోశాధికారిగా రాజ్‌మహ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కరీంనగర్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని హమ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ పేర్కొన్నారు. గాంధీజీ జయంతి సందర్భంగా కాపువాడ మున్నూరు కాపు సంఘం భవన ఆవరణలో 'పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత, ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం. పర్యావరణాన్ని రక్షిద్దాం' అనే నినాదంతో ముద్రించిన వాల్‌పోస్టర్‌ను కాపు సంఘం అధ్యక్షుడు బొమ్మరాతి రామచంద్రం, మాజీ డిప్యూటీ మేయర్ రమేశ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సంస్థ సభ్యులు కల్యాడాపు ఆగయ్య, ఆకుల యాదయ్య, తిరుమని రాజేశం, కిషన్, ఆది మల్లేశం, శ్రీనివాస్, దుగ్గు మహేందర్, మధు, శ్రీధర్, మారుతి, వెంకట్, నరేశ్ పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా:
9951602934, 9951602933, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కరీంనగర్ : శ్రవణ్, ACO - 9948820305
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : మొండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : రాములు - 9160083195
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899